## వరి కొనుగోలు కేంద్రాలను సత్వరమే ప్రారంభించాలి
### -జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను సత్వరమే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. 2024-25 సీజన్ కు సంబంధించిన వరి కొనుగోలుపై బుధవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా వరిని కొనుగోలు చేసేందుకు వీలుగా 126 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రైతులు పండించిన ధాన్యం గ్రేడ్-ఏ రకానికి 2,320 రూపాయలు, సాధారణ రకానికి 2,300 రూపాయలు, సన్న రకం ధాన్యానికి అదనంగా 500 రూపాయలు చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. 126 వరి కొనుగోలు కేంద్రాలకు గాను 34 ఐకెపి, 61 పిఏసిఎస్, 31 డీసీఎంఎస్ ఏజెన్సీల ద్వారా 108 కేంద్రాల్లో దొడ్డు రకం వరి ధాన్యం, 18 కేంద్రాల్లో సన్న రకం వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు. రైతులు ఆరబెట్టిన, చెత్త, తేమ లేకుండా ధాన్యము కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చే విధంగా రైతులకు సూచించాలని ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలతో పాటు గోనె సంచులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. కేంద్రాల్లో రైతులందరూ రైస్ మిల్లర్లతో అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయంతో ఉంటూ వరి కొనుగోలును వేగవంతం చేస్తూ, ఎప్పటికప్పుడు ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరే విధంగా వాహనాలు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్‌ప్రసాద్, డీఆర్‌డీఓ శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్‌బాబు, జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి మోహన్‌రెడ్డి లు పాల్గొన్నారు.

## కులసమగ్ర సర్వేతో బీసీలకు న్యాయం జరగాలి : ఎమ్మెల్యే



కార్యక్రమంలో మాట్లాడుతున్న మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

**ఘట్‌కేసర్, నవంబర్ 6, ప్రభాతవార్త:** సమగ్ర ఇంటింటికి కుటుంబసర్వేలో ప్రతిఒక్కరూ తమ వివరాలను ఎనుమరేటర్స్‌కు తెలియజేసి సహకరించాలని మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయ సమావేశపుహాలులో బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అధ్యక్షతన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ, కులసమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినాటి నుంచి బీసీ వర్గాలు ఓటు వేస్తున్నారని అగ్రవర్ణాల నేతలు పాలిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కులగణన ద్వారా వెనుకబడిన కులాలకు ప్రభుత్వ పథకాలు, ఉద్యోగాల్లో న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనెలాఖరు వరకు బీసీ కులగణన పూర్తి చేస్తారని అధికారులు తెలిపారని అందరూ సమకరించాలన్నారు. జనాభాలో 50 శాతం ఉన్న బీసీలు ఎన్నికల్లో ప్రభావితం చేస్తారని బీసీ వర్గాల నాయకులు ఆర్థికంగా, రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి వెళ్లాలని సూచించారు. గత ప్రభుత్వంలో బీసీ విద్యార్థులకు గురులాలల ద్వారా నాణ్యమైన విద్య, విదేశీ విద్య అందించారని తెలిపారు. బీసీ కులవృత్తులకు ఉపాధి కోసం పలు పథకాలను అమలు చేసి అందించారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కమీషనర్ బి.చంద్రశేఖర్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, ఎంపీడీఓ ఎల్.గీతారెడ్డి, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బొక్క సంగీతా ప్రభాకర్‌రెడ్డి, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, సల్లూరి నాగజ్యోతి నర్సింగ్‌రావు, సమగ్ర బర్ల శశికళ దేవేందర్, కడుపోల్ల మల్లేశ, మేకల పద్మారావు, షేక్‌జహంగీర్, కుతాడి రవీందర్, మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేశ్, మాజీ ఎంపిటిసిలు మంకం రవి, నాగుల రమేశ్, సహకార సొసైటీ మాజీ చైర్మన్ డొంకెన బిక్షపతిగౌడ్, డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి, కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, ఇంటింటి కుటుంబసర్వే సూపర్‌వైజర్లు, ఏనుమురేటర్లు పాల్గొన్నారు.

## పొగా వేసెయ్.. వైర్లు దోచెయ్
### -పోలీసులకు చిక్కిన నలుగురు దొంగలు
### -రూ.12.50 లక్షల నగదు, రెండు మినీ ట్రక్కులు స్వాధీనం
### -షాద్‌నగర్ ఎసిపి సి.హెచ్.రంగస్వామి వెల్లడి



కేసు వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రంగస్వామి



పోలీసులు రికవరీ చేసుకున్న నగదు, సెల్‌ఫోన్లు

**షాద్‌నగర్ నవంబరు 6, ప్రభాతవార్త, :** సైబరాబాద్, రాచకొండ, మహబూబ్‌నగర్ పోలీసు కమిషనరేట్ల పరిధిలో రియల్ వెంచర్‌లలో ఉన్న అల్యూమినియం వైర్లు, ఎలక్ట్రిక్ వైర్లు, ఇతర సామాగ్రిని అత్యంత చాకచక్యంగా దొంగిలించి వాటిని వాహనాల ద్వారా తరలించే దొంగల ముఠాను రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. బుధవారం షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో స్థానిక ఏసీపీ సి.హెచ్.రంగస్వామి మీడియా సమావేశంలో ఈ చోరీలకు సంబం ధించిన వివరాలను వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం.. రంగారెడ్డి జిల్లా పాల్మాకులకు చెందిన కట్టా శ్రీనివాస్ (37), అతని బంధువు, పెద్ద తుప్పకు చెందిన కాకునూరి శ్రీకాంత్ (32), మహేశ్వరం మండలం నల్లచెరువు తండాకు చెందిన ఆటో డ్రైవర్ బానోత్ రాజు (35), ఉత్తర ప్రదేశ్‌కు చెందిన వలస కార్మికు డు దిలావర్ (23) నలుగురు ఒక ముఠాగా ఏర్పడి వెంచర్‌లలో ఉన్న విద్యుత్ వైర్లు, ఇనుప సామాగ్రిని దొంగిలించి, వాటిని అమ్మి సొమ్ము చేసుకుంటున్న ఈ నలుగురిని అనుమానాస్పద స్థితిలో స్థానిక పోలీ సులు అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిపారు. వీరి వద్ద రూ.12.50 లక్ష ల నగదు, రెండు మినీ ట్రక్కులు, నాలుగు సెల్‌ఫోన్లు, ఒక హీరో హోండా ఫ్యాషన్ బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ నలుగురిపై సైబరాబాద్, మహబూబ్‌నగర్, రాచకొండ కమిషనరేట్ల పరిధి లో గత ఏడాదిన్నర కాలంగా 17 కేసులు నమోదైనట్లు ఏసీపీ రంగస్వామి వెల్లడించారు. షాద్‌నగర్, తలకొండపల్లి, కడ్తాల్, నందిగామ, శంషాబాద్, జడ్చర్ల టౌన్, మహేశ్వరం, కందుకూరు, మంచాల ప్రాంతాల్లో చోరీలకు పాల్పడినట్లు స్పష్టం చేశారు. ఆయా పోలీస్ స్టేషన్‌లలో మొత్తం 17 కేసులు ఈ నలుగురిపై ఉన్నట్లు వివరించారు. నిరంతరం చోరీలకు పాల్పడుతున్న ఈ నలుగురిపై పీడీ యాక్టు పెట్టే విధంగా ఉన్నతాధికారులకు సిఫార్సు చేయనున్నట్లు ఏసీపీ తెలిపారు. నిందితుల్లో ప్రధాన ముద్దాయి కట్ట శ్రీనివాస్ మొదట వెంచర్‌లలో రిక్కీ నిర్వహిస్తాడని, ఆ తర్వాత అతని బంధువు కాకునూరి శ్రీకాంత్, బానోత్ రాజులకు మినీ ట్రక్కులు ఉండడంతో వాటిని ఉపయోగించి వెంచర్లలో దిలావర్ ద్వారా వైర్లను కత్తిరించి వాటిని నలుగురు తరలించి సొమ్ము చేసుకుంటారని తెలిపారు. తరచూ జరుగుతున్న ఈ సంఘటనలపై ఫిర్యాదులు అందడంతో సైబరాబాద్ కమిషనర్ అవినాశ్ మహంతి, శంషాబాద్ డీసీపీ రాజేష్, షాద్‌నగర్ ఏసీపీ రంగ స్వామి పర్యవేక్షణలో శంషాబాద్ సీసీఎస్ సీఐ పవన్ బృందం, ఎస్ఐ అవినాశ్, కానిస్టేబుళ్లు మహేందర్‌కుమార్, నవీన్, సంజీవ, షాద్‌నగర్ సీఐ పి.విజయ్ కుమార్, డిఐ వెంకటేశ్వర్లు, క్రైమ్ బృందం కేసు విచా రణాధికారి ఎస్ఐ శరత్ కుమార్, కానిస్టేబుళ్లు మోహన్, కర్ణాకర్, జాకీర్, రాజు, రఫిలు కేసు చేధనలో పాల్గొన్నట్లు ఏసీపీ తెలిపారు. వీరికి కమిషర్ అవినాశ్ మహంతి ద్వారా రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.





రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


## రైతులకు అందుబాటులో ఎరువులు

**శామీర్‌పేట, నవంబరు 6, ప్రభాతవార్త**

రైతులకు అందుబాటులో ఉండే విధంగ అలియాబాద్‌లో ఎరువుల దుఖాణంను ప్రారంభించటం జరిగిందని శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘం చైర్మన్,డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఎరువుల షాపును ప్రారంభించారు. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే ఎం,సుధీర్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, జిల్లా నాయకులు కె.కృష్ణారెడ్డి, ముద్దం సుధాకర్‌రెడ్డి, ఎం.సంజీవరెడ్డి, ఎన్.విష్ణుగౌడ్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి. మాజీ సర్పంచులు గౌరికుమారివెంకటేశ్, ఎల్లయ్యయాదవ్‌లతో కలిసి ప్రారంభించారు. దీనిలో సొసైటీ డైరక్టర్లు, ఎఎంసి డైరక్టర్లు, మండల కాంగ్రెస్ నాయకులు, రైతు సంఘాల నాయకులు, రైతులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వే అధికారులకు ప్రజలు సహకరించాలి

### -జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ -సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి : మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్



ఇంటింటి సర్వేను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



మేడ్చల్ జిల్లా అంతాయిపల్లిలో ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరుల దృశ్యం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** జిల్లాలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ఇంటి వద్దకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం ప్రారంభమైన సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెంబర్ 26 ఇష్కాన్ బాది కాలనీలో, వికారాబాద్ మండలం గొట్టిముక్కుల గ్రామం లో సమగ్ర కుటుంబ సర్వే ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒక ఇంటిలో ఎంత మంది కుటుంబ సభ్యులు, ఎన్ని కుటుంబాలు ఉన్నాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంటింటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, బుధవారం నుంచి 8 రోజుల వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75 కాలంలలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదారు పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని అన్నారు. సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని తెలిపారు. సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని తెలిపారు. జిల్లాలోని అందరు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు సమగ్ర సర్వే విషయంపై విస్తృతంగా దండోరా వేయించాలని అధికారులను ఆదేశించారు. సమగ్ర సర్వేకు వివరాలు ఇచ్చేందుకు ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. ఆకస్మిక తనిఖీల ద్వారా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.

### మేడ్చల్ జిల్లాలో...

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 6, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బంధీగ నిర్వహించాలని, సర్వే పూర్తి నాటికి జిల్లా వ్యాప్తంగ ఖచ్చితమైన కుటుంబాల సంఖ్య రావాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు. బుధవారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని అంతాయిపల్లిలో గ్రామంలో, కీసర మండలంలోని రాంపల్లి దాయర, గోధుమకుంట గ్రామాల్లో ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తాతో కలిసి కలెక్టర్ గౌతమ్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబసర్వే) ను పకడ్బంధీగ నిర్వహించాలని ఎంపిడిఓలను, కమిషనర్లను, అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఇళ్లు ఉండి ఇతర జిల్లాల్లో నివాసం ఉంటున్నవారు స్వచ్ఛందంగ ఎక్కడైనా ఒక చోట మాత్రమే వారి వివరాలు నమోదు అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్యుమరేటర్లకు అవసరమైనచో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని నోడల్ అధికారులకు కలెక్టర్ సూచించారు. సర్వేకు సంబంధించిన ప్రొఫార్మాలను పరిశీలించి ఏ విధంగ నమోదు చేస్తున్నారని కుటుంబ సభ్యులను ఏమేమి ప్రశ్నలు అడుగుతున్నారని, మీకు ఎన్ని ఇండ్లు కేటాయించారని సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సర్వేలో ఇతర తదితర వివరాలను సేకరించేటపుడు కుటుంబ యజమానులు వారి వారి ఆధార్, ఓటరు, అవసరమైన కార్డులను ఎన్యుమరేటర్లకు చూపించేలా తెలియజేయాలని అధికారులకు సూచించారు. సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లు హాజరుఅవుతున్నారా అని కీసర ఎంపిడిఓ గ్యానాయక్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సర్వేలో ఇంటి యజమానుల వివరాలను నేరుగా అడిగి తెలుసుకుని స్టిక్కర్ అతికించారు.

ఈ జిల్లా కలెక్టర్ పర్యటనలో జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, జిల్లా ఎస్సీ అభి వృద్ది అధికారి వినోద్‌కుమార్, కీసర ఎంపిడిఓ గ్యానాయక్, నోడల్ ఆఫీసర్ సుకీర్తి, తహసీల్దార్ అశోక్‌కుమార్, శామీర్‌పేట తహసీల్దార్ యాదగిరిరెడ్డి, తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, కౌన్సిలర్ ఎస్.మధుసూదన్‌రెడ్డి, నాయకులు ఎస్. వేణుగోపాల్‌రెడ్డి, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పరిగిలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ



**పరిగి నవంబర్ 6, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన సర్వే చేపట్టిన సందర్భంగా బుధవారం వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, రాష్ట్ర కన్వీనర్ లాల్ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ బీసీ నాయకులు, విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన చేపట్టడం సంతోషకరమని, విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచడం హర్షనీయమని అన్నారు. బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు పొందాలన్నా, బీసీల హక్కులు కాపాడాలన్నా కులగణన అవసరమని, బీసీలు 52 శాతం ఉన్నప్పటికీ వారికి దక్కాల్సిన 52 రిజర్వేషన్లకు ప్రస్తుతం కేవలం 18మాత్రమే ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. కుల గణనతో లెక్కలు తేలబోతున్నాయని, బీసీల రిజర్వేషన్లు సాధించుకునేందుకు బీసీలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వెంకటయ్య, మా జీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, దీదిది ఉపాధ్యక్షులు దండు అశోక్, కాంగ్రెస్ నాయకులు మాదారం నరసింహులు, నస్కల్ మాణిక్యం, గణేష్, వెంకటయ్య, నరసింహులు బీసీ నాయకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మాయిల రక్షణకే షీటీం .!
### - తాండూరు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న డిఎస్పీ బాలకృష్ణారెడ్డి.

**తాండూరు, నవంబరు 6, ప్రభాతవార్త :** అమ్మాయిల రక్షణకే షీటీం పనిచేస్తుందని తాండూరు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం తాండూరు పట్టణ శివారు హైదరాబాద్ రోడ్డు మార్గంలోని తెలంగాణ మైనార్టీ బాలికల పాఠశాలలో తాండూరు సబ్‌డివిజన్ షీటీం ఆధ్వర్యంలో అవగాణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ బాలకృష్ణారెడ్డి పాల్గొని విద్యార్థులకు షీటీంపై అవగాణ కల్పించారు. అమ్మాయిలు, మహిళలు ఆపదలో ఉన్న సమయంలో వారిని కాపాడేందుకు షీటీం పనిచేస్తుందని తెలిపారు. ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు గాని, ఎవరైనా అఘాయిత్యానికి పాల్పడుతున్నట్లు గాని తెలిస్తే వెంటనే డయల్ 100 లేదా 181 కు ఫోన్ చేయాలని సూచించారు. వెంటనే షీటీం లేదా పోలీసులు వారికి రక్షణ కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీటీం ఇంచార్జ్ శేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్, కళాజాత బృదం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డ్ జోలికి వెళ్తే ప్రభుత్వానికే ప్రమాదం

**యాచారం నవంబరు6,ప్రభాతవార్త :** భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశంగా పరిగణిస్తున్న తరుణం రేషన్ కార్డు వ్యక్తి ఆర్థిక స్థితి గతులను నిర్ధారించే ధ్రువీకరణ పత్రంగా మారింది. దేశంలో ఆర్థిక వెనుకబడి ఇబ్బందులకు గురై పేదరిక దిగువన అధిక సంఖ్యలో జనాలు జీవనం కొనసాగిస్తున్నారు. రేషన్ కార్డ్ అనేది పదేళ్ల ముందు పేదవాడికి ఒక ఆయుధంలా పనిచేసేది. కాలక్రమేన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చాక కెసిఆర్ చేపట్టిన అనంతరం తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డు విలువ కోల్పోయి ఆధార్ ఆధారంగానే సంక్షేమ పథకాలు అందజేయడం జరిగింది. కెసిఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేయడంలో రేషన్ కార్డు పరిగణంలోకి తీసుకోకపోవడం వల్లనే సంపన్నులకు మేలు జరిగి అర్హులకు అన్యాయం జరిగిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రేషన్ కార్డును ఆధారం చేసుకుని గత పది సంవత్సరాల ముందు సంక్షేమ పథకాలన్నీ వారికి అందజేసేవారు. ఎన్టీఆర్ ప్రభుత్వం మొదలుకొని రాజశేఖర్ రెడ్డి వరకు రేషన్ కార్డు జోలికి వెళ్లకుండా భయపడ్డారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. తెలంగాణలో పరిస్థితులు మారిపోయావి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రేషన్ కార్డు అంటేనే ప్రభుత్వాలు భయపడేవని వాటిని పంపిణీ చేయాలన్న కొత్తవి ఏర్పాటు చేయాలన్న ఎంతో ఇబ్బందులకు గురి అయ్యే వారిని పేర్కొంటున్నారు. రేషన్ కార్డులు ఎవ్వరికి ఇవ్వాలి ఎవ్వరికి తగ్గించాలనే అంశం చాలా సున్నితమైనదని తొలగిస్తే ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత వస్తుందని భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం పతనం ఖాయమని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక వనరులు ఆర్థిక విలువలను తెలియజేసేదే తెల్ల రేషన్ కార్డుని రేషన్ కార్డు వలన ఎంతోమంది కోల్పోవడం జరుగుతుందని నిబంధనలు నియమాలను పాటించడంలో అధికారులు ప్రభుత్వం సముచితంగా ఆలోచన చేయాలని కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం పూర్తి కాకముందే హైడ్రాతో నిరుపేదల నుండి సామాన్యుల వరకు తీవ్ర వ్యతిరేకత ఉన్నారని, రేషన్ కార్డుతో నూటికి నూరు శాతం జనాలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేయడం ఖాయం అంటున్నారు.

అనుభవజ్ఞులు సీనియర్లు ఆర్థిక వ్యవహా రాలపై అనుభవం గలవారు రేషన్ కార్డ్ విషయంలో సున్నితంగా వివరించాలని లేదంటే పరిణామాలు తలకిందులు అవుతావని హెచ్చరిస్తున్నారు.

ఒక కుటుంబ వ్యవస్థలో వారి ఆర్థిక స్థితిగతులను తెలిపేది రేషన్ కార్డును నిర్ధారించడంలో అధికారులు ఎన్నో ఆలోచనలు చేసి ముందుకు సాగాలని లేదంటే తగిన మూల్యం చెల్లించాల్సిందేనని అంటున్నారు.

## కాంసాన్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం


### -కాంసాన్ హైజేన్ డైపర్ ప్లాంట్ పూర్తిగా దగ్ధం
### -కోట్ల రూపాయల ఆస్తి నష్టం



నందిగామలో కాంసాన్ హైజెక్ డైపర్ ప్లాంట్ అగ్నికి ఆహుతి అవుతున్న దృశ్యం

**నందిగామ నవంబర్ 6, ప్రభాతవార్త :**

నందిగామ మండల కేంద్రం శివారులో బుధవారం తెల్లవారుజామున కాంసాన్ పరిశ్రమలో హైజెనిక్ డైపర్ ప్లాంట్లో ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. అర్ధరాత్రి దాటిన తర్వాత కరెంట్ షాట్ సర్క్యూట్ ద్వారానే ప్రమాదం సంభవించిందని భావిస్తున్నారు. ఈ అగ్ని ప్రమాదంలో కోట్ల విలువచేసే మిషనరీ అగ్నికి పూర్తిగా ఆహుతి అయ్యింది. ప్రమాద సమయంలో సుమారు 50 మంది కార్మికులు ప్లాంట్లో పనిచేస్తున్నారు, ప్రమాద సమయంలో కార్మికులు పరుగులు తీసి బ్రతుకు జీవుడా అంటూ ప్రాణాలను కాపాడుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అర్ధరాత్రి సమయంలో ఎగిసిపడుతున్న మంటలను ఆర్పడం కోసం షాద్నగర్ నుండి అగ్నిమాపక దళాలు రంగ ప్రవేశం చేశారు. మహేశ్వరం, రాజేంద్రనగర్, చంద్రాయన గుట్ట, జూపార్క్ తాడ్ బన్ ప్రదేశాల నుండి అగ్నిమాపక దళాలు యుద్ధ ప్రాతిపదికన వచ్చి మంటలను అదుపు చేశారు. ప్రమాదం తర్వాత కాంసన్ పరిశ్రమ యజమాని మనీష్ గిలాడి మాట్లాడుతూ సుమారు రూ.25 కోట్ల నుండి 30 కోట్ల వరకు నష్టం వాటిలినట్లుగా విచారం వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై నందిగామ పోలీసు, రెవెన్యూ అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు. పరిశ్రమలో ఎంత మేరకు ఆస్తి నష్టం జరిగిందో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



అగ్నిమాపక యంత్రాల ద్వార మంటలు ఆర్పుతున్న దృశ్యం

## నజ్దిక్ సింగారంలో పశు వైద్య శిబిరం



**యాచారం నవంబరు6,ప్రభాతవార్త :** పశువైద్యాధికారుల సలహాలు సూచనలు పాటించి మెరుగైన పశు పెంపకం చేపట్టాలని మండల పశు సంవర్ధక శాఖ వైద్యాధికారి డాక్టర్ రేఖ పేర్కొన్నారు. మంగళవారం యాచారం మండల పరిధిలోని నజ్దిక్ సింగారం గ్రామంలో డాక్టర్ శేఖర్, వెంకటయ్య,గోపాలమిత్ర బుచ్చిరెడ్డి , సహాయకురాలు వసంతలతో కలిసి వైద్యాధికారిని రేఖ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 57 ఆవులు గేదెలకు గర్భ నిర్ధారణ పరీక్షలు చేపట్టినట్టు తెలిపారు. సుమారు 20 మంది రైతులు అందులో పాల్గొని వారి పశువులకు చికిత్సలు చేయించుకున్నట్లు తెలిపారు. గాలికుంటు వ్యాధి టీకాలతో పాటు పలు పరీక్షలు వైద్య సేవలు అందించినట్లు అధికారులు పేర్కొన్నారు.

## ప్రజా ప్రయోజనాల కొరకే సమగ్ర కులగణ



**చౌడాపూర్ నవంబర్ 6 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కులగణన సర్వే బుధవారం మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రారంభించారు. మండల పరిధిలోని మరికల్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో కులగణన ప్రారంభించారు.. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సమగ్ర సర్వే ను రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కొరకే ప్రారంభించారని, ప్రజలు ఎలాంటి అనుమానాలు లేకుండా సర్వేలో పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వేలో కులం, మతం, సామాజిక అంశాలు, కుటుంబ సభ్యుల వారీగా విద్య, ఉద్యోగం,ఉపాధి, వ్యాపారం, వార్షిక ఆదాయ వివరాలు, భూములు, ఇళ్లు, ఇతర స్థిర, చరాస్తుల వివరాలు సేకరిస్తారని, వివరాలు గోప్యంగా ఉంచుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ చారి, అయ్యూబ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## మన ముదిరాజ్ మహాసభ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కృష్ణ ముదిరాజ్



**చౌడాపూర్ నవంబర్ 6 , ప్రభాతవార్త**
రాష్ట్రంలో ముదిరాజులను ఆర్థికంగా, రాజకీయంగా సామాజికంగా ముందుకు నడిపించడంలో అగ్రభాగాన ఉన్న తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా... మండల పరిధిలోని మక్త వెంకటాపూర్ గ్రామానికి చెందిన చిట్యాల కృష్ణ ముదిరాజ్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి సతేంద్ర శివయ్య ముదిరాజులు నియామక పత్రాలను అందజేశారు.. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా ముదిరాజ్ సంఘాన్ని బలోపేతం చేయడంతో పాటు, ముదిరాజులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారమే మార్గంగా పనిచేస్తానని, ముదిరాజుల ఎదుగుదలకు అండగా ఉంటానన్నారు.. ఈ కార్యక్రమంలో మన ముదిరాజ్ మహాసభ యూత్ నాయకులు చిట్టెం ప్రణీత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన డిపిఓ జయసుధ

**పూడూరు, నవంబర్ 6, ప్రభాతవార్త :** సమగ్ర కుటుంబ సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని వికారాబాద్ జిల్లా పంచాయతీ అధికారి జయసుధ అన్నారు.సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా బుధవారం పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ,ఎన్కెపల్లి,అంగడి చిట్టంపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇంటినెంబరు లిస్టింగ్,స్టిక్కరింగ్ కార్యక్రమాలను పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతిఇంటి యజమాని తమ వివరాలను సర్వే అధికారులకు తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పాండు,ఎంపిఓ,సూపర్‌వైజర్లు,పంచాయతీ కార్యదర్శులు,ఎనమెరేటర్లు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి వెన్నముక సోషల్ మీడియా విభాగం

**-టీపిసిసి రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి రఘుపతి రెడ్డి**

**వికారాబాద్,నవంబర్ 6, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీకి సోషల్ మీడియా విభాగం వెన్నముక లాంటిదని టీపీసీసీ రాష్ట్ర సోషల్ మీడియా విభాగం కార్యదర్శి చామల రఘుపతిరెడ్డి అన్నారు. బుధవారం వికారాబాద్ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ సోషల్ మీడియా సమీక్ష సమావేశం పట్టణంలోని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ నివాసంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చామల రఘుపతి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కష్ట పడి పని చేసే వారికి తగిన ప్రాధాన్యం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అబివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలిసే విధంగా విస్తృతంగ సోషల్ మీడియాలో ప్రచారం చేయాలని తెలిపారు. సోషల్ మీడియాలో పనిచేసే వారికి పార్టీలో, ప్రభుత్వంలో భవిష్యత్‌లో వారి స్థాయిని బట్టి సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్, కో ఆర్డినేటర్ సిద్ధు నారి యాదగిరి, టౌన్ కో ఆర్డినేటర్ విజయ్, మండల కో ఆర్డినేటర్లు సిద్దయ్య, నందు, శ్రీకాంత్, నరేందర్ భరత్, వెంకట్, తులసీ దాస్, అశ్రఫ్ అలి, మహేందర్ పలు గ్రామ కో ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

### జీవితాల్లో ఆరోగ్యకరమైన అలవాట్లు చేసుకోవాలి

**అత్తాపూర్ నవంబరు6,ప్రభాతార్త :** నెంబర్ వన్ బ్రాండు అయిన డాబర్ హనీ పెరుగుతున్న ఊబకాయం సమస్యను దృష్టిలో ఉంచుకుని శారీరక ఫిట్‌నెస్‌పై అవగాహన పెంచేందుకు ఒక సరికొత్త టీవీ ప్రచారాన్ని ప్రారంభించింది. క్రమశిక్షణతో కూడిన జీవనశైలికి పేరొందిన నటుడు అక్షయ్ కుమార్ ప్రజలను తమ దైనందిన జీవితాల్లో ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన అలవాట్లు చేసుకోవాల్సిందిగా సూచించారు.

## విద్యార్థులకు మానవ విలువలతో కూడిన విద్యను అందించాలి

**-రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి**

**రవీంద్రభారతి, నవంబరు 6 ప్రభాతవార్త :** నేటి సమాజంలో మంచి, మానవత్వం, మానవీయ విలువలు కోల్పోయి అనేక అఘాయిత్యాలు, నేర ఘోరాలు జరుగుతూ పరిస్థితులు అల్లకల్లోలంగా పరిణమిస్తున్నాయని, అందుకే విద్యా సంస్థల తమ విద్యార్థులకు మానవ విలువలతో కూడిన విద్యను బోధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి అన్నారు. విద్యార్థులు వీటితోపాటు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకొని పోటీ ప్రపంచంలో గొప్పగా రాణించాలని, సమకాలీన మార్పులనుబట్టి ఉద్యోగావకాశాలు, వ్యాపారానికి కావాల్సిన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకురానున్న స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఉపాధి అవకాశాలు పెరగనున్నాయని, యువత తమలోని స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకున్నప్పుడే పోటీ ప్రపంచంలో రాణించగలరని అభిప్రాయపడ్డారు. రవీంద్రభారతి ప్రధాన మందిరంలో బుధవారం ఘనంగా జరిగిన తపస్య కాలేజీ ఆఫ్ కామర్స్ మేనేజ్‌మెంట్ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వి.బాలకిష్టారెడ్డి విశిష్ట అతిథులు ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రాధికారి డా. కమతం శ్రీనివాస్, తపస్య విద్యాసంస్థల డైరెక్టర్ ఒగూరి శ్రీహరి తదితరులతో కలిసి పట్టభద్రులైన 800మంది విద్యార్థులకు పట్టాలను అందజేసి శుభాభినందనలు తెలిపి ప్రసంగించారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని, దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి యువత పాటుపడాలని బాలకిష్టారెడ్డి కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎక్కువగా డాక్టర్, ఇంజనీరింగ్ కోర్సులలో చేర్చేందుకే ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని, కానీ వాటిలోకంటే కామర్స్ కోర్సులలో ప్లేస్‌మెంట్లు అధికంగా ఉంటాయని గ్రహించాలని సూచించారు. అతితక్కువ కాలంలోనే తెలంగాణ రాష్ట్రంలో తపస్య కళాశాలలను ఏర్పాటుచేసి ఎక్కువ మంది విద్యార్థులను అత్యుత్తమ గ్రాడ్యుయేట్లుగా తీర్చిదిద్దిన ఘనత యాజమాన్యానికే దక్కుతుందని అభినందించారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు, యువతే దేశసంపదని, వారి అభ్యున్నతే దేశం అన్నిరంగాల్లో పురోగమించడానికి అవకాశముంటుందని, అందుకు అనుగుణంగా వారు తమ గమ్యాలను తీర్చిదిద్దుకొని ముందుకు సాగాలని కోరారు.



పట్టభద్రులైన విద్యార్థులకు పట్టాలను అందజేస్తున్న బాలకిష్టారెడ్డి, శ్రీనివాస్, శ్రీహరి తదితర అతిథులు

## వాసవి మహిళలకు చేసిన సేవలు మరువలేనివి



వాసవి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు

**సైఫాబాద్, నవంబరు 6 ప్రభాతవార్త:**
మహిళల అభ్యున్నతి, సంక్షేమ కోసం స్వర్గీయ పుల్లూరి వాసవి చేసిని సేవలు మరువలేనివని పలువురు వక్తలు కొనియాడారు. భారత జాతీయ లోకదళ్ పార్టీ కార్యకర్తగా పనిచేసిన ఆమె అంచెలంచెలుగా రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలి స్థాయికి ఎదిగిన వాసవి నిరంతరం మహిళల హక్కుల కోసం, సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడ్డారని వక్తలు చెప్పారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన వాసవి ప్రథమ వర్ధంతి సభలో పార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి శ్యామ్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీ పటిష్టత కోసం ఆమె జిల్లాల్లో పర్యటించి, సభ్యత్వ నమోదు కార్యక్రమానికి పెద్ద ఎత్తున కృషి చేశారని, ఆమె మన మధ్యలేకపోవడం పార్టీకి తీరని నష్టమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతకు ముందు వారు ఆమె చిత్రపటానికి పూలు మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆమె కుమారుడు పి.సంకీర్త్, నాయకులు రాజు, సాల్‌మాన్ రాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మూసీ బాధితుల కోసం ఆమ్ ఆద్మీ పార్టీ సంతకాల సేకరణ



మూసీ బాధితుల కోసం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పాశం యాదగిరి

**సైఫాబాద్, నవంబరు 6 ప్రభాతవార్త:** మూసీనది బాధితులకు మద్దతుగా ఆమ్ ఆద్మీ పార్టీ బుధవారం లిబర్టి వద్దగల పార్టీ కార్యాలయం ఎదుట సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి ప్రారంభించి మాట్లాడారు. మూసీని అత్యంత కలుషితమైన నదుల్లో ఒకటిగా మార్చిన ఫార్మా మాఫియాను కూల్చివేసి, అనంతరం పేదలకు పునరావాసం కల్పించిన తరువాతే పేదల ఇళ్ళు కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ మూసీ నది పునరుజ్జీవం కోసం నదీ తీర జనాభాకు హాని కలిగించే విధంగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని ఆరోపించారు. మూసీ సుందరీకరణ అమలుపై అఖిల పక్ష పార్టీల కమిటీ వేసి వారి సలహాలు, సూచనలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బుర్ర రాము గౌడ్, హేమ జిల్లోజు, దర్శనం రమేష్, సుధారాణి, సునీత, జావీద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబర్‌పేటలో బొడ్రాయి భూమి పూజ



బొడ్రాయి భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్న వి.హనుమంతరావు, సేవా సమితి ప్రతినిధులు

**హైదరాబాద్, నవంబరు 6 ప్రభాతవార్త:**
అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం అంబర్‌పేట ప్రధాన రహదారిలోగల గాంధీవిగ్రహం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో అంబర్‌పేట బొడ్రాయి (నాభిశిల) భూమి పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావు, సేవా సమితి ముఖ్యసలహాదారు కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, అధ్యక్షుడు వై.శంకర్‌గౌడ్, ఛైర్మన్ పింజాల జ్ఞానేశ్వర్‌గౌడ్, వైస్-ఛైర్మన్ గడ్డం లక్ష్మణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వి.హనుమంతరావు మాట్లాడుతూ తెలంగాణలోని ప్రతి గ్రామంలో బొడ్రాయిని పూజించే సంప్రదాయం మన పూర్వికుల కాలం నుంచి వస్తున్నదని చెప్పారు. గ్రామ దేవతల పండుగలతోనే ప్రజలు క్షేమంగా ఉండాలని, బొడ్రాయి గ్రామానికి ధ్వజస్తంభం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధులు రాజు, మల్లికార్జున్‌గౌడ్, చెంగిలి సుధాకర్, కిషోర్, శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్ వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయి

**సైఫాబాద్, నవంబరు 6 ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ ఆటో డ్రైవర్లను అడ్డుపెట్టుకుని ప్రభుత్వం మీద బురదజల్లాలనే ఉద్దేశంతో ఇందిరాపార్కు వద్ద జరిగిన ఆటో డ్రైవర్ల ధర్నాలో పాల్గొని ఆయన నోట ఆటో డ్రైవర్ల సంక్షేమం అనే మాట దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని అఖిల భారత అసంఘటిత కార్మికులు అండ్ ఉద్యోగుల కాంగ్రెస్ విమర్శించింది. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హాయంలో ఆటో డ్రైవర్లనుగాని, ఆటో సంఘాల నాయకులను కాని గేటు దగ్గరకు రానీయకుండా చేసిన కెటిఆర్‌కు ప్రభుత్వం, పదవులు లేకపోవడంతో ఆటో డ్రైవర్లు గుర్తుకు వచ్చారా అని కార్మికుల, ఉద్యోగుల కాంగ్రెస్ ఛైర్మన్ కౌషల్ సమీర్, రాష్ట్ర ఆటో విభాగం ప్రధాన కార్యదర్శి రుద్రాక్ష మల్లేష్ ప్రశ్నించారు. ప్రతి పక్షాల వలలో, వారి మాయ మాటలలో ఆటో సంఘాల నాయకులు పడరాదని, ఆటో డ్రైవర్లను అడ్డుపెట్టుకుని కెటిఆర్ తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రయత్నించడం సిగ్గు చేటని వారు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం డ్రైవర్లకు అన్నిరకాలుగా న్యాయం చేయడానికి ఒక ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతున్నదని, ఈ తరుణంలో ప్రభుత్వంపై బురదచల్లె బిఆర్‌ఎస్ నాయకుల మాటలు ఎవరూ నమ్మరని వారు స్పష్టం చేశారు.

## తార్నాక డివిజన్‌లో సామాజిక ఆర్థిక సర్వేను ప్రారంభించిన డిప్యూటీ మేయర్

**తార్నాక, నవంబర్ 6 ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సామాజిక ఆర్థిక సర్వేను నగర డిప్యూటీమేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి తార్నాక డివిజన్‌లో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ఈ సర్వేద్వార ప్రజల ఆర్థిక, సామాజిక, విద్య, వైద్య, వృత్తి రంగాల సమాచారం తెలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ సర్వేకు మద్దతు తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ సుభాష్, అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ హేమలత, శానిటేషన్ డిఈ. వెంకటేష్, డిపిఓ శ్రీవాణితో పాటు అధికారులు పాల్గొన్నారు.

## ఒలింపిక్స్‌లో పథకం సాధించాలి

**-రంగారెడ్డి జిల్లా అథ్లెటిక్స కోచ్ సాయి రెడ్డి**

**హైదరాబాద్,నవంబర్ 6,ప్రభాతవార్త:**
తెలంగాణ నుంచి మంచి అథ్లెట్స్ ను తయారు చేసి జాతీయ, అంతర్జాతీయ,ఒలింపిక్స్ లో పథకాలు సాధించేయాలని కోచ్ గా తన కోరిక అని రంగారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ కోచ్ సాయిరెడ్డి అన్నారు. అండర్16 మెన్స్‌లో సాయిరెడ్డి వద్ద శిక్షణ పొందిన అమ్లాన్ బోర్గేహ్ణ అనే అథ్లెట్ 100మీటర్,200 మీటర్ పరుగుపందెంలో నేషనల్ రికార్డ్ సాధించిన అనంతరం తన మాజీ కోచ్ సాయిరెడ్డి ని కలిశారు. ఈసందర్భంగా తన మాజీ విద్యార్థి అమ్లాన్ బోర్గేహ్ణ ను కోచ్ సాయి రెడ్డి ఘనంగా సత్కరించారు.శాలువా, పుష్పగుచ్చాలు అందించి మొమెంటో తో సత్కస్తూ అభినందించారు. ఈ సందర్భంగా కోచ్ సాయి రెడ్డి మాట్లాడుతూ.. తన వద్ద శిక్షణ పొందిన విద్యార్థి ఇండియా స్థాయిలో రికార్డుల నెలకొల్పడం తనకు గర్వంగా ఉందన్నారు. అమ్లాన్ బోర్గేహ్ణ ఎంతో పట్టుదలతో శిక్షణ పొందేవారని, ఒక అథ్లెట్ గా అద్భుతమైన క్రమశిక్షణ కలిగి ఉండి ఈ స్థాయికి ఎదిగాడని అన్నారు. అమ్లాన్ బోర్గేహ్ణ ఇప్పుడు రిలయన్స్ ఫౌండేషన్ లో శిక్షణ పొందుతున్నారని, భవిష్యత్ లో జాతీయ, అంతర్జాతీయ,ఒలింపిక్స్ లో పథకాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ నుంచి మరింత మంది అథ్లెట్స్ పథకాలు సాధించేలా కృషి చేస్తున్నామని తెలిపారు.

## అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి



బిజెపి ప్రధాన కార్యదర్శి (సంస్థ) బి.ఎల్.సంతోష్‌ను కలిసి దీపావళీ శుభాకాంక్షలు తెలియజేస్తున్న బిజెపి నాయకులు ఫిరాసత్ అలీ బాక్రీ

**చార్మినార్,నవంబరు 6 ప్రభాతవార్త :** బిజెపి ప్రధాన కార్యదర్శి (సంస్థ) బి.ఎల్.సంతోష్‌ను కలిసి చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం దారుషిఫా ప్రాంతానికి చెందిన తెలంగాణ బిజెపి మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ దీపావళీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ మాట్లాడుతూ బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పాటు పడుతున్నదని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు

## సమగ్ర ఇంటింటి సర్వేకు ప్రజలంతా సహకరించాలి

**- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్**

**నార్సింగి, నవంబర్ 6 ప్రభాతవార్త :** సమగ్ర ఇంటింటి సర్వేకు ప్రజలంతా సహకరించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం నార్సింగి మున్సిపల్ పరిధిలోని కోకాపేట్‌లో "సమగ్ర ఇంటింటి సర్వే" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ సీఏం రేవంత్‌రెడ్డి కుల గణన చేపట్టి జనాభా దామాషా మేరకు భవిష్యత్తులో విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లను కల్పించేందుకు శ్రీకారం చుట్టారని వివరించారు. కుల గణనలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలబడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. మీ ఇళ్లకు మున్సిపాలిటీ నుంచి నియమించిన ఎన్యూమరేటర్లు వివరాలు సేకరించేందుకు వస్తారని, వారికి మీ పూర్తి వివరాలు తెలిపి సహకరించాలని సూచించారు. సమాజంలో వెనుకబడ్డ కులాల ప్రజలందరికి ఈ సమగ్ర సర్వే భవిష్యత్తులో చాలా ఉపయుక్తంగా మారుతుందన్నారు. తెలంగాణను వేగంగా అభివృద్ధి చేసేందుకు, విశ్వనగరంగా తీర్చి దిద్దేందుకు సీఏం రేవంత్‌రెడ్డి రేయింబవళ్లూ కష్టపడుతున్నారని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మన్ విజయ్ బాబు, కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు దుర్గేష్ యాదవ్, శివారెడ్డి, పత్తిశ్రీకాంత్, పత్తి ప్రవీణ్, కె.లక్ష్మి ప్రవల్లిక కిరణ్, గోపాల సునీత గణేష్, అమరేందర్‌రెడ్డి, మేనేజర్ యోగేష్, సీనియర్ నాయకులు పి.చంద్రవేఖర్‌రెడ్డి, టి.మల్లేష్ ముదిరాజ్, యం.గండయ్య ముదిరాజ్, ఎల్.పాపిరెడ్డి, హరిశంకర్, వేణుగౌడ్, పి.రమేష్, ఆర్.యాదగిరి పాల్గొన్నారు.



కోకాపేట్‌లో ఏర్పాటు చేసిన సమగ్ర ఇంటింటి సర్వే సమావేశంలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్.

## మహారాష్ట్ర ఎన్నికల్లో పద్మశాలీల అభ్యర్థుల విజయం కోసం కృషి చేద్దాం

**సైఫాబాద్, నవంబరు 6 ప్రభాతవార్త:** మహారాష్ట్ర, సోలాపూర్ మరాఠా ఎన్నికల్లో పోటి చేస్తున్న ముగ్గురు పద్మశాలి అభ్యర్థులను గెలిపించుకోవడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున పద్మశాలీలు తరలివెళ్ళి గెలుపుకు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిద్దామని అఖిల భారత పద్మశాలి రాజకీయ విభాగం పిలుపునిచ్చింది. ఈ మేరకు బుధవారం నారాయణగూడలోని పద్మశాలి భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో రాజకీయ విభాగం జాతీయ అధ్యక్షుడు బొల్ల శివశంకర్, సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి, రాజకీయ విభాగం ప్రధాన కార్యదర్శి బొమ్మ ప్రవల్లిక, సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాధం, మహిళా విభాగం అధ్యక్షురాలు వనం దుష్యంతల, ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షుడు పుట్ట పాండురంగం తదితరులు మాట్లాడారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీల నుంచి ముగ్గురు పద్మశాలి చేనేత బిడ్డలు టిక్కెట్లు కేటాయించడం జరిగిందని వారు తెలిపారు. ఆ ముగ్గురు అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత మన అందరిపైన ఉందని, ఇందుకోసం ఆ నియోజకవర్గల్లో మన తెలంగాణ పద్మశాలీలు వెళ్ళి విస్తృతంగా ప్రచారం చేపడతామన్నారు. గెలుపే లక్ష్యంగా పనిచేద్దామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బొల్ల శివశంకర్

## సమగ్ర సర్వేకు ప్రజలు పూర్తి సహకారం అందించాలి

**-చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ వెంకన్న**

**చార్మినార్,నవంబరు 6 ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మాకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలందరూ తమ పూర్తి సహకారాన్ని అందించాలని జిహెచ్‌ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టి.వెంకన్న అన్నారు.చార్మినార్ జోన్ పరిధిలో కొనసాగుతున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను ఆయన బుధవారం డిప్యూటీ కమిషనర్లుతో కలిసి పరిశీలించారు. బహదూర్‌పుర నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్, చార్మినార్ నియోజకవర్గం ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ నివాసాలకు వెళ్లి సర్వేపై ఆయన ఇద్దరు ఎమ్మెల్యేతో చర్చించిన అనంతరం వాళ్ల ఇంటికి సర్వేకి సంబంధించిన స్టిక్కర్లు అతికించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు కలగకుండ అవసరమైన సర్వే సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు.మూడు వారాలు పాటు నిర్వహించే సమగ్ర కుటుంబ సర్వేకు ఇంటి వద్దకు వచ్చే సిబ్బందికి ప్రజలు పూర్తి సహకారం అందించి తమ కుటుంబ వివరాలను అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో చాంద్రాయణగుట్ట,చార్మినార్,ఫలక్‌నుమా సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు సురేందర్,సరిత,అరుణ కుమారిలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న బహదూర్‌పుర ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్,చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టి.వెంకన్న.అధికారులు

## సారస్వత పరిషత్తు బాలల దినోత్సవ పోటీల విజేతలకు బహుమతులు

**నాంపల్లి, నవంబరు 6 ప్రభాతవార్త :** తెలంగాణ సారస్వత పరిషత్తు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉభయ తెలుగు రాష్ట్రాల ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన శ్రీమతి కోదూరి శాంతమ్మ స్మారక కథ, వచన కవిత, పద్య కవిత, చిత్రలేఖనం పోటీలలో విజేతల పేర్లను ప్రకటించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన సుమారు 80 పాఠశాలల నుండి 750మందికిపైగా విద్యార్థినీ విద్యార్థులు తమ రచనలను పంపగా సారస్వత పరిషత్తు న్యాయ నిర్ణేతలతో పరిశీలింపజేసింది. ఆయా పోటీల విజేతలుగా ప్రకటింపబడిన 59మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 500 రూపాయల చొప్పున నగదు బహుమతిని అందజేస్తామని, మరో 76మందికి రెండవశ్రేణిలో ప్రత్యేక ప్రశంస కింద జ్ఞాపికతో సత్కరిస్తామని సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య బుధవారం మీడియాకు తెలిపారు. ఈ నెల 15వ తేదీ ఉదయం 10 గంటల నుండి నిర్వహించే బాలల సాంస్కృతికోత్సవం రోజున కూడా అప్పటికప్పుడు పాటలు, వక్తృత్వం, పుస్తక సమీక్షా, రచన, ఏకపాత్రాభినయం, వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు చెన్నయ్య పేర్కొన్నారు. విద్యార్థులకు ఎంతగానో ఉపయుక్తమయ్యే మరికొన్ని అంశాల్లో సదస్సులు కూడా అదేరోజు జరుగుతాయని, పోటీలో బహుమతులు రానివారికి కూడా ఆరోజు జరిగే పోటీల్లో పాల్గొన్నట్లు ధృవీకరణ పత్రాలు అందజేస్తామని వెల్లడించారు. ఔత్సాహిక విద్యార్థులు ఈ సదవాకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెద్దసంఖ్యలో పోటీల్లో పాల్గొని స్ఫూర్తినిపొంది బహుమతి, సర్టిఫికెట్లను పొందాలని జి.చెన్నయ్య సూచించారు.

## పోచమ్మ దేవాలయ పున:నిర్మాణ పూజలు ప్రారంభం

**అత్తాపూర్ నవంబరు6,ప్రభాతవార్త :**
వేధపండితుల మంత్రోచరణల మధ్య అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలోని శ్రీ పోచమ్మ దేవాలయ పుననిర్మాణ పూజలు బుధవారం ఘనంగా ప్రారంభమైయ్యాయి. తెల్లవారుజాము నుంచే దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహకులు భారీ ఏర్పాటు చేశారు. దేవాలయంలో హోమాన్ని నిర్వహించి అమ్మవారి విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించారు. హైదర్‌గూడ పోచమ్మ దేవాలయం పునర్నిర్మాణం సందర్భంగా హైదర్‌గూడలో పండుగ వాతావరణం నెలకొంది. కోరిన కోరికలు తీర్చే చారిత్రాత్మకమైన పోచమ్మ దేవాలయాన్ని అధునాతన పద్దతిలో అభివృద్ధి పరచనున్నామని దేవాలయ కమిటి సభ్యులు వెల్లడించారు. దాతల నుంచి విరాళాలను సేకరిస్తున్నామని దేవాలయ నిర్మాణానికి తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ పూజల్లో సోమారం రాజ్‌కుమార్, సోమారం రవీందర్, వనం నర్సింహ్మా, బాలసుబ్రహ్మణ్యం, కొలన్ సుభాష్‌రెడ్డి, బాల మురళీకృష్ణ, శ్రీకాంత్, సోమవారం శ్రీనివాస్, ప్రణవ భక్త సమాజం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



హైదర్‌గూడ పోచమ్మ దేవాలయం వద్ద జరిగిన పుననిర్మాణ పూజల్లో పాల్గొన్న భక్తులు.

## శ్రీశైలంగౌడ్‌ను కలిసిన అసోసియేషన్ సభ్యులు




సమస్యలు పరిష్కరించాలని కోరుతున్న కాలనీ వాసులు

**జీడిమెట్ల, నవంబర్ 6, ప్రభాతవార్త**
గాజులరామారంలోని ఆదర్శనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బుధవారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌ని కలిసి తన నివాసంలో కలిసి పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు నియోజకవర్గంలోని కాలనీల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఆదర్శ్‌నగర్ కానీలో డ్రైనేజీ, సీసీ రోడ్డు, వీధిదీపాలతో పాటు ఇతర సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ బుచ్చిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శివశంకర్, దయాకర్, కృష్ణ, బాపిరెడ్డి, గోపాల్, యాదిరెడ్డి, విజయభాస్కర్, మల్లారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు పడ్డ రోడ్లు...నిద్ర మత్తులో అధికారులు

**-ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనపల్లి జైపాల్ రెడ్డి**




**అత్తాపూర్ నవంబరు6, ప్రభాతవార్త :**
రోడ్లు గుంతలు పడి వాహనాదారులు ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోకుండా నిద్ర మత్తులో ఉన్నారని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనపల్లి జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్‌లోని మధుబన్ ప్రధాన రహదారిలో ఏఐటీయూ సీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ...కాటేదాన్ నుండి రామ్ చరణ్ ఆయిల్ మిల్ , మధుబన్ , శ్రీరామ్ కాలనీ పోయే ప్రధాన రహదారి గత ఐదు నెలల నుండి వర్షాలకు రోడ్లు పూర్తిగా గుంతలు పడి ఆ రహదారిలో పోవాలంటేనే వాహనాదారులు వణుకు పుడుతుందని అన్నారు. రామ్ చరణ్ ఆయిల్ మిల్ మరియు రవి ఫుడ్ కంపెనీ దాటిన తర్వాత మధుబన్ కాలనీ పోయే మూలమలుపు దగ్గర మోకాళ్ళ లోతు గుంతలుపడి వాహనా దారులకు మరింత ఇబ్బందిగా మారిందని అన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు మున్సిపల్ అధికారులు గుంతలు పడుతున్న దగ్గర వెంటనే రోడ్లు మరమ్మతులు చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐ టియుసి నాయకులు మహ్మద్ కాజా,టీ.నిరంజన్, మల్లారెడ్డి, నరేష్, హర్ష, కృష్ణ, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**బొంరాస్‌పేట్, నవంబర్ 6, ప్రభాతవార్త:** బొంరాస్‌పేట్, దుద్యాల్ మండలంలో ఏర్పుమళ్ళ, మెట్లకుంట, చిల్‌మూల్ మైలారం గ్రామాలలో బుధవారం తహసీల్దార్ కిషన్ నాయక్, ఎంపిడిఓ వెంకన్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ జయకృష్ణ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని వారు తెలిపారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని వారు కోరారు. రైతులకు ప్రభుత్వం 48 గంటలలో ధాన్యం కొనుగోలు డబ్బులను వారి బ్యాంకుఖాతాలో జమచేస్తామన్నారు. రైతుల ధాన్యంను కొనుగోలు కేంద్రంకు తీసుకువచ్చేముందు కల్లాల దగ్గరనే సరైన తేమశాతం వచ్చే విధంగా ఆరబెట్టి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్‌రాములు గౌడ్, ఎఈఓ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి రమేష్, మాజీ ఉపసర్పంచ్ ఎల్లప్ప, మహిళా సంఘం సభ్యులు వసంత, అంజమ్మ, విఓఎ శ్రీనివాస్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కొడంగల్, నవంబర్ 6, ప్రభాతవార్త:** ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సది వ్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్.గురునాథ్‌రెడ్డి, పిఏసిఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్‌లు అన్నారు. బుధవారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం హస్నాబాద్(హెచ్‌ట) కొడంగల్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డులో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నదని అన్నారు. రైతుల ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తున్నదని, ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులను ఆశ్రయించి నష్టపోకుండా ప్రభుత్వం మద ్దతు ధరతో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని అన్నారు. అంతకుముందు మండల పరిధిలోని పెద్దనందిగామ, హస్నాబాద్ తదితర గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో తహశీల్దార్ విజయ్‌కుమార్, ఎఓ లావణ్య, పిఏసిఎస్ డైరెక్టర్ గొల్ల ఎల్లమ్మ, మున్సిపల్ కౌన్సిలర్ రమేష్‌లతో పాటు సంజీవరెడ్డి, ఎఎంసి డైరెక్టర్ సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కులగణన దేశానికే ఆదర్శం

**-టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్**



కుటుంబ సర్వే సందర్భంగా అధికారులతో టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్

**కడ్తాల్, నవంబరు 6, ప్రభాతవార్త:** అసమానతను వివక్షను పేదరికాన్ని రూపుమాపడానికే తెలంగాణ జన కులగణన నిర్ణయం కాంగ్రెస్ పార్టీ రాహుల్‌గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చడానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని, ఇది దేశానికే రోల్ మోడల్ అని రాహుల్‌గాంధి, రేవంత్‌రెడ్డి చేతల నేతలని పౌరసమాజం సూచనలు తీసుకోవాలంటే ధైర్యం కావాలని టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా అధికారులతో కలిసి ఇంటింటికి స్టిక్కర్స్ అతికించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నేటివరకు జన కులగణన ఎవ్వరు చేయలేదని కాంగ్రెస్ పార్టీ రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయంలో వెనుకబడిన వారికి తగు న్యాయం చేస్తుందని ఎస్సి, ఎస్టి, బిసి నిరుపేద ఒసిలకు పూర్తి న్యాయం జరుగుతుందని రాబోయే తరాలకు బంగారు భవిష్యత్‌గా ఉంటుందని సమ సమాజమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని రాష్ట్ర బడ్జెట్ రూ.3లక్షల కోట్లు దేశ బడ్జెట్ రూ.50లక్షల కోట్లతో ఎవరెంతో వారికంత అనే విధంగా కార్పొరేట్ శక్తులకు కాకుండా దేశ సంపదను ప్రజలకు పంచాలనే కోణంలో రాహుల్‌గాంధి, రేవంత్‌రెడ్డిలు ముందుకెళ్తున్నారని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పార్టీలకతీతంగా స్వాగతించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పల్లె జంగయ్య, జె.జవహర్‌లాల్, కె.హీరాసింగ్, కె.స్టాలిన్ కిషన్, తులసిరామ్, బోని శంకర్, తులసిరామ్, చిన్న, భీమా, గోపి, రమేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

**కడ్తాల్, నవంబరు 6, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం అశోక్, ఎక్వాయిపల్లి గ్రామ పంచాయతీలో ఏదుల అలివేలు మరణించారు. విషయం తెలుసుకున్న రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు చైర్మన్, మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్‌నాయక్ మృతుల కుటుంబాలను పరామర్శించారు. అనంతరం మృతదేహాలకు నివాళులర్పించారు. తదుపరి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.5 వేల చొప్పున రెండు కుటుంబాలకు పదివేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో రైతు అధ్యక్షుడు జోగు వీరయ్య, మాజీ ఎంపిటిసి లచ్చిరామ్ నాయక్, ఎఎంసి డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు చందోజీ, భిక్షపతి, వెంకటేష్, లక్ష్మణ్, సుమన్, నాయకులు పాల్గొన్నారు.

## మహాసభకు బయలుదేరి ఎమ్మార్పిఎస్ నాయకులు

**కుల్కచర్ల, నవంబర్ 6, ప్రభాతవార్త:**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం నుంచి భారీ ఎత్తున ఎమ్మార్పిఎస్ కార్యకర్తలు నాయకులు అభిమానులు తుక్కుగూడ మహాసభకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమం ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు వై.రాములు మాదిగ, ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు నాగలి వెంకట్ రాములు మాదిగ, ఎమ్మార్పిఎస్ ప్రధాన కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్ మాదిగ, అధికార ప్రతినిధి బొంరెడ్డిపల్లి మొగులయ్య, మాదిగ ఆధ్వర్యంలో భారీ సమీకరణతో బయలుదేరి వెళ్లారు. ధర్మయుద్ధం మహాసభకు వెళ్లే వాహనాలను ఎమ్మార్పిఎస్సి నాయకులు కుల్కచర్ల పిఏసిఎస్ చైర్మన్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ కనకం మొగులయ్య, దళిత యువశక్తి యువజన సంఘం మాజీ మండల అధ్యక్షుడు తుప్పలి వెంకటేష్ గజ్జి లక్ష్మయ్య జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల దళిత యువశక్తి యువజన సంఘం కోశాధికారి శివని చుక్కయ్య దళిత యువశక్తి యువజన సంఘం కుల్కచర్ల గ్రామ మాజీ అధ్యక్షుడు జట్టిగల వెంకటయ్య, ఎంఆర్పిఎస్ కుల్కచర్ల మండల మాజీ అధ్యక్షులు నాగని బిచ్చయ్య, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ పాలెపల్లి వెంకటయ్య, ఎంఆర్పిఎస్ యువనాయకులు సాల్వీట్ లెగలరాళ్ల ఎమ్మార్పీఎస్ కుల్కచర్లమండల ఉపాధ్యక్షులు భక్కని ఆనంద్ కుమార్, పుట్టాపహాడ్ గ్రాములు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దగ్గుల సురేష్ యువనాయకులు బక్కని రాములు, బొంరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ కృష్ణయ్య శివని సురేష్ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీకి ఎంపికైన గోవర్ధన్

**పెద్దెముల్ నవంబరు 6, ప్రభాతవార్త :**

స్కూల్ గేమ్స్ ఫెడరే షన్(ఎస్‌జిఎ ఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 1న కీసరలో నిర్వహించిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచిన జెడ్‌పిహెచ్‌ఎస్ మంబాపూర్ విద్యార్థి గోవర్ధన్ రాష్ట్ర స్థాయి కబడ్డీకి ఎంపిక య్యారు. ఈ నెల 8,9 తేదిలలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఆర్,కృష్ణయ్య తెలిపారు. క్రీడల్లో రాణిస్తున్న క్రీడాకారున్ని పాఠశాల హెచ్‌ఎం కె.శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఆనందం, సుధాకర్, ఆంజనేయులు, శ్రీనివాస్, శేఖర్, సురేఖ, నిర్మల, విజయలక్ష్మి, సంగీత, యాదమ్మ, మమత, నాజియా, ఎం. నిర్మల తదితరులు అభినందించారు.

# సదరం సర్టిఫికెట్‌లో అవినీతికి తావు లేదు

**భారత వికాలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు సుధీర్**




కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న భారత వికాలాంగుల హక్కుల పరి రక్షణ సమితి అధ్యక్షులు సుధీర్

**వికారాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లాలో సదరం సర్టిఫికేట్‌కు అవినీతికి తావులేదని భారత వికాలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సుధీర్ అన్నారు. బుధవారం నాడు వికారాబాద్ జిల్లాలో కలెక్టర్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. వికారాబాద్ జిల్లాలోని వైకల్య ధృవీకరణ పత్రాలలో డిపీయం నర్సిములు, అదే విధంగా కంప్యూటర్ వెంకటయ్య, సంతోష్ అవినీతికి పల్పడుతున్నట్లు కొందరు నేతలు చేసిన అరోపణలో వస్తావం లేదని కావలనే కొన్ని సంఘాల నేతలు తప్పుడు అరోపణలు చేస్తున్నారన్నారు. వికారాబాద్ జిల్లాలో సదరం సర్టిపికేట్స్‌లో ఎలాంటి అవినీతికి తావు లేకుండా నిబద్ధతగా పని చేస్తున్న అధికారులపై కొన్ని సంఘాల నేతలు అసత్య ఆరోపనలు చేయటం దురదృష్టికారం అన్నారు. వికారాబాద్ జిల్లాలో అర్హులైన వారందరికి సకాలంలో సదరం సర్టిపికేట్ పంపిణీ చేస్తున్న అవినీతికి అవకాశం లేకుండా పంపిణీ చేస్తున్నారన్నారు. కావలనే తప్పుడు అరోపణలు చేస్తున్న అధికారులను ఇబ్బందికి గురిచేస్తే పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తామన్నారు. అధికారులపై తప్పుడు ఆరోపణలు చేసిన వారు వెంటనే క్షమపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో భారత వికాలాంగుల హక్కుల పరి రక్షణ సమితి నాయకులు దోమ మండల అధ్యక్షులు చుక్కయ్య, బందిరెడ్డి, హరిచారీ, తదితరులు పాల్గొన్నారు.

## శివమారుతి ఆలయంలో అయ్యప్ప మాలధారణ




అయ్యప్ప మాలధారణలో భక్తులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 6:** షాద్‌నగర్ పట్టణంలోని శ్రీశివ మారుతి అయ్యప్ప గీతామందిరంలో శ్రీ గిరీష్‌సతీషన్ నాయర్ గురుస్వామి ఆధ్వర్యంలో బుధవారం అయ్యప్ప మాలధారణ కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కమిటి అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు తెలిపారు. అయ్యప్ప మాలధారణ కోసం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి ప్రధాన కార్యదర్శి రేటికల్ నందీశ్వర్, గొల్ల రామరాజ్ యాదవ్, బాల్ రెడ్డి, పటబట్ల సతీష్, సిద్ధ శ్రీనాథ్, పొగాకు సురేష్, సంగమేశ్వర్, మణి, అరుణ్ చెలకల హరి, రమణ, ప్రవీణ్, నిరంజన్, ఆలయ అర్చకులు రవిశర్మ, సంతోష్, సునిల్, మేనేజర్ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలకు విరాళాలు



అయ్యప్పస్వామి ఆలయ ప్రహరీగోడ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న దృశ్యం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 6:** పట్టణానికి చెందిన అరటి విజయ లక్ష్మి, యాదవ్‌ల చిన్న కుమారుడు అకాశ్ యాదవ్ జన్మదినం సందర్భంగా దేవాలయాలకు విరాళాలు అందజేశారు. నందిగామ మండలంలోని అయ్యప్ప స్వామి దేవాలయ ప్రహరీగోడ నిర్మాణానికి ఒక లక్ష పదకొండు వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గురుస్వామి గిరిషన్ నాయర్ ఆశీర్వాదం తీసుకున్నట్లు పేర్కొన్నారు. జానంపేటలోని ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణం కోసం 25వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేపల్లె కుమార్ గౌడ్, బి.కృష్ణ యాదవ్, చించేటి కృష్ణ గౌడ్, నరసింహులు గౌడ్, నిరంజన్ గౌడ్, మల్లేష్ యాదవ్, అరవి రవితేజ, గంధం ఆనంద్, పిల్లి శేఖర్, మల్లేష్‌లు పాల్గొన్నారు.

## టిటిడి ప్రమాణ స్వీకారానికి హాజరైన బసప్ప



టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడితో షాద్‌నగర్‌కు చెందిన న్యాయవాది బసప్ప

**షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 6:** తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్‌గా బిఆర్ నాయుడు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి షాద్‌నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది మోముల బసప్ప టిటిడి ఆహ్వానం మేరకు హాజరైనట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సువర్ణభూమి యం.డి. బొల్లినేని శ్రీధర్, వెంకటేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 6:** టిసిజెఎసి జిల్లా కన్వీనర్‌పై అక్రమ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని షాద్‌నగర్‌కు చెందిన తెలంగాణ పీపుల్స్ జెఎసి కమిటీ సభ్యులు బుధవారం మీడియాకు విడుదల చేసిన ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ గ్రామంలో అక్రమంగా నిర్మిస్తున్న ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా పోరాడుతూ, అక్కడి ప్రజలకు అండగా నిలిచిన ఉపాధ్యాయుడు విజయ్ కుమార్‌ను విధుల నుండి సస్పెండ్ చేయటాన్ని వారు ఖండించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ కన్వీనర్ టి.జి.శ్రీనివాస్, కోకన్వీనర్ అర్జునప్ప, రవీంద్రనాథ్ మాట్లాడుతూ వ్యవసాయానికి, రైతులకు, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న నిర్మల్ జిల్లా ప్రజల న్యాయ సమ్మతమైన ప్రజా ఉద్యమాన్ని బలపర్చాడనే సాకుతో విజయ్ కుమార్‌ను సస్పెండ్ చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. వెంటనే విజయ్ కుమార్‌పై విధించిన సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిచో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## యాదవుల సంస్కృతికి ప్రతీక సదర్ ఉత్సవాలు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 6:** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చేగూరు గ్రామంలో నిర్వహించిన సదర్ ఉత్సవాల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సదర్ నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ సదర్ ఉత్సవాలు యాదవుల ఐక్యతకు, జంతువుల పట్ల వారికి ఉన్న ప్రేమను, వారి జీవన విధానాన్ని చాటుతాయన్నారు. పాడి పరిశ్రమ ద్వారా ఉపాధి పొందుతున్న యాదవులు పశువుల సంతతి పెరగడానికి దున్నపోతులను పవిత్రంగా చూడడం ఈ సందర్ సమ్మేళన ప్రత్యేకత అన్నారు. యాదవుల సంస్కృతికి ప్రతీక అయిన ఈ సదర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారిక పండగగా ప్రకటించిందని గుర్తుచేశారు. సదర్ ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన పులిరాజు నృత్యాలు, దున్నపోతుల విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మాలాధారణతో అయ్యప్ప భక్తులు

**కొడంగల్, నవంబర్ 6, ప్రభాతవార్త:** కొడంగల్ పట్టణానికి చెందిన అయ్యప్ప భక్తులు అయ్యప్పస్వామి మాలాధారణ చేపట్టారు. కార్తిక మాసం కావడంతో బుధవారం కొడంగల్ పట్టణానికి చెందన 18 మంది భక్తులు తాండూర్ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో మాలాధారణ చేపట్టినట్లు గురుస్వామి గోపాల్ తెలిపారు. 41 రోజుల పాటు నియమనిష్టలతో ఉపావాస దీక్షలతో నిత్యం అయ్యప్ప నామస్మరణతో పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కేరళ రాష్ట్రంలోని అయ్యప్ప స్వామి ఆలయానికి మండల దీక్షలకు తరలివెళ్ళడం జరుగుతుందని తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మహేశ్వరం, నవంబర్ 6 ప్రభాతవార్త:** నేడు కెబి తండా గ్రామంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎఈ చక్రపాణి తెలిపారు. గురువారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కెబి తండా అగ్రికల్చర్ ఫీడర్లలో చెట్ల కొమ్మలను తొలగించుటలో భాగంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. సంబంధిత విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

## విద్యావలంటీర్లను యథావిధిగా కొనసాగించాలి

**శామీర్‌పేట, నవంబరు 6, ప్రభాతవార్త:** జగ్గంగూడ ప్రాథమిక పాఠశాలలో విద్యావలంటీర్లను యథావిధిగా కొనసాగించాలని, పాఠశాలలో విద్యావలంటీర్లు వద్దు అని డిఇఓ, ఎంఇఓలు పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఆదేశించటంతో గ్రామ మాజీ సర్పంచ్ సిహెచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, గ్రామస్థులు, విద్యార్థుల పేరెంట్స్ ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తాను కలెక్టరేట్‌లో కలిసి విద్యావలంటీర్లను యథావిధిగా కొనసాగించాలని వినతిపత్రాన్ని అందజేశామని, ఆమె సానుకూలంగ స్పందించి, పరిష్కరిస్తామన్నారని మాజీ సర్పంచ్ పేర్కొన్నారు.

## గుర్తు తెలియని శవం లభ్యం

**మొయినాబాద్, నవంబర్ 6, ప్రభాతవార్త:** గుర్తుతెలియని శవం, తల, మొండెం వేరుగా పడి పూర్తిగా డీకంపోజ్ అయినటువంటి గుర్తు తెలియని శవం లభ్యమైన సంఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ముస్తఫాహిల్స్ కాలనీలో 5తేది మంగళవారం సాయంత్రం, మొయినాబాద్ టౌన్‌లో ఉన్న ముస్తఫాహిల్స్ కాలనీలో ఏదో గుర్తు తెలియని శవం పడి ఉందని, మొయినాబాద్ పంచాయితీ కార్యాదర్శి సుదర్శన్ ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనాస్థలానికి వెళ్లి చూడగా, తల, మొండెం వేరైన గుర్తు పట్టలేనంతగా డీకంపోజ్ అయిన శవం పడి ఉందని తెలిపారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**కొడంగల్, నవంబర్ 6, ప్రభాతవార్త:** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు అందుబాటులో ఉండి అన్ని వివరాలతో సిద్ధంగా ఉండాలని, ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏ ఒక్క ఇంటిని కూడా వదలకుండా ప్రతి ఇంటిని సర్వే చేయాలన్నారు. ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యుల, కుటుంబాల, ఇంటి నెంబర్‌లేని ఇండ్లను గురించి, ఇతర సమస్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే కోసం వచ్చిన ఎన్యూమరేటర్‌లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. సర్వే ఫారంలో ఎన్యుమరేటర్‌లు ఎట్టి పరిస్థితుల్లో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్‌వైజర్‌లు లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపిడిఓలను సంప్రతించాలన్నారు. ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని తెలిపారు. సర్వే ఫారంలో పూర్తి వివరాలను నింపాలని తెలిపారు. మండల



కొడంగల్‌లో కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతుల నుంచి సేకరిస్తున్న ప్రక్రియను పరిశీలించి కేంద్రం నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలన్నారు. ట్రక్‌షీట్స్ వచ్చాయా, బిల్ ట్యాగ్ అయ్యిందా, గన్ని బ్యాగులు అందాయా అని ఆరాతీశారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను ఒపిఎంఎస్‌తో పాటు లోకల్ యాప్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. అంతకుముందు సమగ్ర సర్వేను సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ పరిశీలించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, తహశీల్దార్ విజయ్‌కుమార్, ఎన్యూమరేటర్‌లు తదితరులు ఉన్నారు.

## నాడు రాజీవ్‌గాంధి.. నేడు రాహుల్ గాంధి



కుటుంబ సర్వే స్టిక్కర్‌ను ఇంటికి అతికిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**జిల్లేడు చౌదరిగూడ, నవంబర్ 6, ప్రభాతవార్త:** దేశంలోని నిరుపేద ప్రజల అభ్యున్నతి కోసం నాడు రాజీవ్ గాంధి నేడు రాహుల్ గాంధి ఎంతో కృషి చేస్తున్నారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం జిల్లేడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో కులగణన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వే వలన అన్నికులాల వారికి మేలు జరుగుతుందని అన్నారు. సర్వేకు వచ్చిన అధికారులకు గ్రామప్రజలు తమ పూర్తి వివరాలను తెలియజేయాలని అన్నారు. దీంతో వారి స్థితిగతులను ప్రభుత్వం గుర్తించి వారికి కావాల్సిన పథకాలను అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్, తహసీల్దారు జగదీశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రంపల్లి రాజు, కృష్ణారెడ్డి, బిసి సెల్ తాలుకా అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు వడ్డె వెంకట్‌రాములు, మార్కెట్ కమిటి డైరెక్టర్ వెంకటనర్సింహారెడ్డి, మాజి ఎంపిటిసి సత్యనారాయణరెడ్డి, రజిత వెంకటయ్య, గోబ్ర్యానాయక్, గోపాల్, బాల్‌రాజు, ఇద్రీజ్, హసన్, శ్రీనివాస్, మల్లేష్, పురుషోత్తంరెడ్డి, రవి, చందునాయక్, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా సర్వే నిర్వహించాలి

**-డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్**



మోమిన్‌కలాన్‌లో ఇంటింటి సర్వేలో పాల్గొన్న డిప్యూటీ తాహసిల్దార్ విజేందర్

**ధారూరు, నవంబర్ 06, ప్రభాతవార్త:** కులగణనపై సర్వే పకడ్బందీగా నిర్వహించాలని డిప్యూటీ తహసిల్దార్ (గ్రామాల ప్రత్యేక అధికారి) విజయేందర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అంతారం, మోమిన్ కలాన్, రాజాపూర్, మోమిన్ కుర్ద్, గ్రామాలలో నిర్వహించిన కులగణన సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కులగణన సర్వేకు ఇంటికి వచ్చిన ఎన్యూమరేటర్లకు గ్రామ ప్రజలు సహకరించాలని అన్నారు. ఆయనతో పాటు ఉపాధ్యాయులు పంచాయతీ, కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక పాఠశాలను సందర్శించిన నోడల్ ఆఫీసర్

**కొడంగల్, నవంబర్ 6, ప్రభాతవార్త:** కొడంగల్ మండల పరిధిలోని హుస్సేన్‌పూర్ ప్రాథమిక పాఠశాలను మండల నోడల్ ఆఫీసర్ నారాయణ సందర్శించారు. బుధవారం ఆయన పాఠశాలలో విద్యార్థుల విద్యా బోధనను పరిశీలించారు. విద్యార్థులు ధారాళంగా చదవడం, రాయడంతో పాటు ప్రతి విద్యార్థికి చతుర్విధ ప్రక్రియలు తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల హాజరు శాతం, పరిశుభ్రతను పరిశీలించి సంతృప్తిని వ్యక్తంచేశారు. విద్యార్థుల ప్రతిభతో వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పెద్దనందిగామ సీనియర్ ఉపాధ్యాయులు గోపాల్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇల్లూరి క్రాంతికుమార్, ఉపాధ్యాయురాలు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసును చేధించిన పోలీస్‌లు

**- అభినందించిన సిఐ శ్రీధర్‌రెడ్డి**



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సిఐ శ్రీధర్‌రెడ్డి

**బొంరాస్‌పేట్, నవంబర్ 6, ప్రభాతవార్త:** బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో కొడంగల్ సిఐ శ్రీధర్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి 163 పక్కన తుంకిమెట్ల గ్రామం శివారులో గల కల్వర్టు దగ్గర గుర్తుతెలియని శవం కనిపించడంతో స్థానికులు ఫోన్ ద్వారా పోలీస్‌లకు సమాచారం అందటంతో గుర్తుతెలియని వ్యక్తి శవంగా కేసు నమోదు చేశామని తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీస్‌లు శవాన్ని బయటకుతీసి చూడగా, మృతుడి ముఖంపై, తల వెనక భాగంలో కుడివైపున 5నుండి 6ఇంచ్‌ల వరకు తలకు రంధ్రం పడి ఉంది. తలలోపల ఉండాల్సిన భాగాలు ఏమిలేవు. మరికొన్ని గాయాలు ఉన్నాయని తెలిపారు. చనిపోయిన వ్యక్తి జేబులో ఒక పేపర్‌లో రెండు ఫోన్ నంబర్లు ఒకటి హిందీ, రెండవది ఇంగ్లీష్‌లో ఉన్నాయని వెంటనే ఎస్ఐ రాహుఫ్, సిబ్బంది ఆ నంబర్లకు ఫోన్ చేయడంతోపాటు వెంకట్ అనే వ్యక్తికి వాట్సప్ ద్వారా మృతుడి ఫోటోలు పంపించడం జరిగిందన్నారు. ఆ ఫోటోలను గుర్తించిన అయన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అమన్‌యాదవ్ వయస్సు(23) మత్యా గ్రామం అయోధ్య జిల్లా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంగా గుర్తించడం జరిగిందన్నారు. సాయంత్రం 6గంటల 30నిమిషాలకు అక్కడి నుండి సిమెంట్ లోడ్ తీసుకొని బయలుదేరడం జరిగిందని తెలిపారు. డ్రైవర్ అనుప్‌శుక్లాకి ఉత్తరప్రదేశ్‌లో పూనం అనే ప్రియురాలు ఉంది. ఆమెతో ఫోన్ మాట్లాడే సమయంలో హెల్పర్ అమన్‌యాదవ్ పక్కనే ఉండేవాడు. పూనం ఫోన్‌నంబర్‌ను అమన్‌యాదవ్ తెలుసుకొని ఆమెకు ఫోన్ చేసి ఇబ్బంది పెట్టేవాడని ఈ రోజు అనూప్‌శుక్లాను చంపుతానని పూనంతో ఫోన్‌లో చెప్పినట్లు చెప్పింది. ఈ విషయంలో కోపం వచ్చిన అనూప్‌శుక్లా ఎలాగైన అమన్‌యాదవ్‌ను చంపాలని నిర్ణయించుకొని డ్రైవర్ సీటుపక్కన ఇనుపరాడ్‌ను పెట్టుకొని మార్గమధ్యలో బండిలో పడుకున్న సమయంలో అమన్‌యాదవ్‌ను తలపై గట్టిగా కొట్టగా మూర్ఛపోయి పడడం జరిగిందన్నారు. తుంకిమెట్ల గ్రామంకు సమీపంలోని కల్వర్టుపై మధ్యలో అమాన్‌యాదవ్ శవాన్ని పడేసి ఇనుపరాడ్‌తో తలవెనక గట్టిగా కొట్టి చనిపోయాడని నిర్ధారించుకున్న తర్వాత కల్వర్టు కిందకు శవాన్ని పడేసి బండి తీసుకొని షాద్‌నగర్ వెళ్ళి లోడ్‌ను ఖాళీచేయించి ఈ నెల 2వ తేదిన తెల్లవారుఝామున బండిని అక్కడే పెట్టి తమ సొంతరాష్ట్రం ఉత్తరప్రదేశ్‌కు వెళ్లిపోతే ఎవ్వరు పట్టుకోరని వెళ్ళుతుండగా తాండూర్ రైల్వేస్టేషన్‌లో పోలీస్‌లు పట్టుకొని విచారించగా అమన్‌యాదవ్‌ను తానే చంపానని, చంపిన స్థలం, బ్యాగ్ పడేసిన స్థలం, ఇనుపరాడ్‌ను చూపించడం జరిగిందని అయన తెలిపారు. ఈ హత్య కేసును ఛేదించిన బొంరాస్‌పేట్ ఎస్ఐ రాహుఫ్, సిబ్బంది శ్రీనివాస్‌గౌడ్, బాలుగౌడ్, శివను సిఐ శ్రీధర్‌రెడ్డి అభినందించారు.

## కొర్రెములలో రోగులకు వైద్య సేవలు



ఆరోగ్యకేంద్ర ప్రారంభోత్సవంలో పాల్గొన్న చైర్మన్ బి.కొండల్‌రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 6, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ కొర్రెముల ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర ప్రారంభోత్సవంలో చైర్మన్ బి.కొండల్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. బుధవారం జరిగిన ఆరోగ్యకేంద్ర ప్రారంభోత్సవంలో పూజలు చేసిన అనంతరం మొక్కలు నాటి నీళ్లు పోశారు. మూతపడిన ఆరోగ్యకేంద్రం తిరిగి మాజీ జడ్పీ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి చొరవతో తిరిగి ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు ముస్తాబు అయ్యిందని అన్నారు. గ్రామస్తులు ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో అస్సిటెంట్ డాక్టర్ శోభన, సాయి, కౌన్సిలర్ గొంగళ్ల మహేశ్ కురుమ, పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్ వాణి, వైద్య సిబ్బంది లక్ష్మీ, రాజేశ్వరి, శైలజ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను పరిశీలించిన చైర్మన్



నారపల్లిలో సిసి రోడ్డు పనులను పరిశీలించిన చైర్మన్ బి.కొండల్‌రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 6,ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ నారపల్లి బృందావన్ కాలనీలో పదిలక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణపనులను బుధవారం చైర్మన్ కొండల్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధిపనులు కొనసాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు కౌన్సిలర్ జి.మహేశ్ కురుమ, నాయకులు అబ్బవతి నర్సింహా, సామల బుచ్చిరెడ్డి, ఎ.స్వామి, ఎ.బాల్‌రెడ్డి, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేలో పాల్గొన్న జడ్పీ సిఈవో



సమగ్ర సర్వేలో పాల్గొన్న జడ్పీ సీఈవో

**షాబాద్, నవంబర్ 6, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వేకు ప్రజలందరూ సహకరించాలని జడ్పీ సిఈవో కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలో చేపట్టే సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టే సమగ్ర సర్వేను పకడ్బందీగా చేపట్టాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేకు ప్రజలందరూ సహకరించాలని, సాంఘిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల తదితర అంశాలకు సంబంధించి సంపూర్ణ వివరాలు సేకరిస్తున్నారని, సుమారు 76 రకాల అంశాలకు సంబంధించిన వివరాలు సేకరించి, నిర్దేశించిన కోడ్ పద్ధతి ద్వారా పత్రాలలో నమోదు చేస్తారన్నారు. 6వ తేది నుండి 18వ తేది వరకు ఎన్యుమరేటర్లకు కేటాయించిన గ్రామాల్లో ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తారన్నారు. ప్రజలు సమగ్ర సర్వే సిబ్బందికి తమ కుటుంబం పూర్తి వివరాలను అందజేసి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అపర్ణ, ఎంపివో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఆశోక్, గ్రామస్థులు ఉన్నారు.


## విగ్రహప్రతిష్ఠకు ప్రభుత్వ చీఫ్ విప్



మహేందర్‌రెడ్డిని కలిసిన నాయకులు

**షాబాద్, నవంబర్ 6, ప్రభాతవార్త:** షాబాద్ మండలం హైతాబాద్‌లో నూతనంగా నిర్మించిన దేవాలయంలో విగ్రహప్రతిష్ఠాపనకు తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డిని ఆహ్వానించారు. హైతాబాద్ మాజీ సర్పంచ్ దర్శన్, మండల ఆప్షన్ మాజీ సభ్యుడు చాన్‌పాషా, సహకారసంఘం డైరెక్టర్ యాదయ్య తదితరులు ఈ నెల 11 నుండి 18వ తేదీ వరకు నిర్వహిస్తున్న పలుకార్యక్రమాల గురించి వివరించారు. ఈ నెల 18న నిర్వహించే జాతరకు హాజరుకావాలని మహేందర్‌రెడ్డిని కోరారు. ఆయనను కలిసిన వారిలో నాయకులు ఉన్నారు.

## ఇంటింటి సర్వేకు సహకరించాలి



మేడ్చల్‌లో సర్వేను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ దీపికానర్సింహారెడ్డి

**మేడ్చల్, నవంబర్ 6. ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక సమగ్ర ఇంటింటి సర్వేను విజయవంతంగా చేపట్టాలని మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపికానర్సింహారెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను బుధవారం చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ సర్వే దేశానికి దిక్సూచిగా మారనుంద న్నారు. ఇంటింటికి వచ్చే సర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు. కార్య క్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, వైస్ చైర్మన్ రమేష్, కౌన్సిలర్లు జంగ హరికృష్ణ, గణేష్,శ్రీనివాస్‌రెడ్డి,కౌడె మహేష్,మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి,నాయకులు మల్లేష్ గౌడ్,నర్సింహారెడ్డి, రవీందర్‌రెడ్డి, అధికారులు, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు ప్రజలు సహకరించాలి: ఎమ్మెల్యే మల్లారెడ్డి



ఇంటింటి సర్వే కార్యక్రమంలో డోర్ స్టికర్ అంటిస్తున్న స్థానిక ఎమ్మెల్యే సిహెచ్. మల్లారెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 6, ప్రభాత వార్త:**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటీ సర్వేలో అధికారులకు ప్రజలు సహకారం అందించి పూర్తి వివరాలు తెలుపాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నానగర్ కాలనీలో బుధవారం ఇంటింటీ సర్వే స్టీకర్‌ను ఇంటికి అతికించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందించడానికి ఈ సర్వే ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. నారపల్లికి చెందిన ఎస్‌కె. అంజాద్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన 2 లక్షల చెక్కును లబ్దిదారుడికి అందజేశారు. ఇంటింటీ సర్వే ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డితో పాటు వేర్వేరుగా జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ తోటకూర వజ్రేశ్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కర్రె రాజేశ్, కౌన్సిలర్లు గొంగళ్ల మహేశ్ కురుమ, సింగిరెడ్డి సాయిరెడ్డి, బాలగోని వెంకటేశ్ గౌడ్, బి. హరిప్రసాద్‌రావు, మెట్టు బాల్‌రెడ్డి, నాయకులు సామల బుచ్చిరెడ్డి, అబ్బవతి నర్సింహా, మోటుపల్లి శ్రీనివాస్, సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ నాయకురాలు ఏర్రమాధవి, ఏర్ర రాజు, బద్దం మల్లిఖార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్వే అధికారులకు ప్రజలు సహకరించాలి: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**పరిగి, నవంబర్ 6, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే బుధవారం ప్రారంభమైన సందర్భంగా పరిగి మున్సిపాలిటీ 5వ వార్డు, సుల్తాన్‌పూర్ గ్రామ పంచాయతీలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమగ్ర కుటుంబ సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వే చేస్తున్న అధికారులకు పలు సూచనలందించి, ప్రజలు వివరాలు వెల్లడించేందుకు భయపడాల్సిన అవసరం లేదని, సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లకు సహకరించాలని ప్రజలకు సూచించారు. ఇంటి యజమాని, కుటుంబ సభ్యుల వివరాలను సరిగ్గా నమోదు చేయాలని, ఇంటి నెంబర్ లేని ఇండ్లు ఉన్నాయా, ఏమైనా సమస్యలున్నాయా అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తుందని, తప్పుగా సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదారు పాస్‌బుక్ వంటివి సిద్ధంగా ఉంచు కుని, ఎన్యుమరేటర్లకు వివరాలందించాలని, సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపిడిఓలను సంప్రతించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని, సర్వే ఫారంలో పూర్తి వివరాలను పొందుపరచాలని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రఘురాం నాయక్, తహసిల్దార్ ఆనంద్‌రావు, ఎన్యుమరేటర్లు తదితరులు ఉన్నారు.



సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

## సర్వేను పకడ్బందీగా చేపట్టాలి



ఇంటింటి సర్వేను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి

**మేడ్చల్, నవంబర్ 6. ప్రభాతవార్త:** కుటుంబ వివరాలతో పాటు పూర్తి సమాచారం కోసం చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర ఇంటింటి సర్వేను బుధవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాలతో చేపడుతున్న ఈ కార్యక్రమానికి మున్సిపల్ పరిధిలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. అధికారులు, సర్వే సిబ్బంది ఇంటింటికి వచ్చినప్పుడు ప్రజలు వారికి సహకరించి వివరాలు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్వామి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, జైపాల్‌రెడ్డి, సరస్వతి మోహన్‌రెడ్డి, బాల్‌రాజ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## సీనియర్ అసిస్టెంట్‌కు కలెక్టరేట్‌లో నివాళులు



సీనియర్ అసిస్టెంట్ జె.లలిత్‌మోహన్‌కు నివాళులు అర్పించిన అధికారులు, సిబ్బంది

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 6, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఇఓ ఆఫీస్‌లో సీనియర్ అసిస్టెంటగా విధులు నిర్వహిస్తున్న జె.లలిత్‌మోహన్ రోడ్డు ప్రమాదానికి గురై హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతిచెందటంతో జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, కలెక్టరేట్ ఎఓ రాంమోహన్,పలువురు అధికారులు, సిబ్బంది ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసి,నివాళులు అర్పించారు. గత సెప్టెంబరు నెలలో లలిత్‌మోహన్ రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలకు గురైనట్లు, హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందినట్లు తెలిపారు. ఈ సందర్భంగ డిఇఓ విజయకుమారి, ఎఓ రాంమోహన్‌లు మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించే క్రమంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ద్విచక్రవాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరి వాడాలని, మొబైల్ మాట్లాడుతూ చూస్తూ డ్రైవింగ్ చేయకూడదని, వేగం కన్నా ప్రాణం మిన్న అని, డ్రైవింగ్ చేసేటపుడు రోడ్డుపై దృష్టి పెట్టాలన్నారు.

## తూంకుంట మున్సిపాల్టీలో సమగ్ర సర్వే

**శామీర్‌పేట, నవంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం కులగణనకు సర్వే చేపట్టటం చారిత్రాత్మకమని, తెలంగాణలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు శ్రీకారం చుట్టటం ప్రశంసనీయమని టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలో ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కులగణన, సామాజిక,



సర్వేలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, కమిషనర్, కౌన్సిలర్

ఆర్థిక, విద్య, రాజకీయ, పలు రకాలుగా సర్వేలు చేపట్టటానికి నిర్ణయం తీసుకోవటం అభినందనీయమన్నారు. బిసిల రిజర్వేషన్లు కూడ దామాషా ప్రకారంగ అందటానికి ఈ సర్వే దోహదపడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి కూడ న్యాయం చేయటానికి కృషి చేస్తుందన్నారు. ప్రతి ఇంట సంక్షేమ పథకాలు అందించటానికి, ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయటానికి ఈ సర్వే వివరాలు దోహదపడనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటి యజమానులు సర్వేకు వచ్చిన వారికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్, 4వ వార్డు కౌన్సిలర్ ఎస్.మధుసూదన్‌రెడ్డి, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్‌యాదవ్, ఉపాధ్యక్షులు వి.మురళిగౌడ్, కాంగ్రెస్ నాయకులు ఎస్.వేణుగోపాల్‌రెడ్డి, బి.జనార్ధన్‌రెడ్డి, బాబు, ఎం.మల్లేశ్‌యాదవ్, మహిళ అధ్యక్షురాలు బి.నాగమణి, యూత్ అధ్యక్షులు టి.జగదీశ్, ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు టిఆర్ రవీందర్‌గౌడ్, పార్టీ నాయకులు శశిధర్‌రెడ్డి, కత్తి రమేశ్, మనోహర్‌రెడ్డి, జి.హరికృష్ణ, టి.జగన్, ఎ.భాను, ఎన్.మల్లేశ్‌గౌడ్, మణిదీప్‌రెడ్డి, కె.శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**పరిగి నవంబర్ 6 ప్రభాతవార్త:** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ డిఎస్పి ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం మధ్యాహ్నం పరిగి పట్టణంలో పరిగి ఎస్సై సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజనులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సైబర్ క్రైమ్ డిఎస్పి ప్రశాంత్ రెడ్డి హాజరై ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు సీనియర్ సిటిజన్లనే లక్ష్యంగా చేసుకొని నేరాలకు పాల్పడుతున్నారని, సైబర్ నేరగాళ్ల ఫోన్ కాల్‌లకు ఎలాంటి స్పందన ఇవ్వద్దని సూచించారు. ఆన్లైన్లో బ్యాంకు ఖాతా లింకులు వంటివి ఓపెన్ చేయకూడదని, సైబర్ నేరగాళ్ల మాయమాటల ఉచ్చులో పడకుండా, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

# బిసి బిడ్డగా తిరుగుబాటుతోనే ఎమ్మెల్యే అయ్యా : ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు

### 0.5 శాతం ఉన్నోళ్లు ప్రజల్ని పాలించడం దౌర్భాగ్యం

**షాద్‌నగర్, నవంబరు 6, ప్రభాతవార్త:**
ఏడు శాతం ఉన్నోళ్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ఏళ్ల తరబడి పాలించారు. 0.5 శాతం ఉన్నోళ్లు కూడా పదేళ్లు తెలంగాణను పాలించారు. జనాభాలో సగానికి పైగా ఉన్న బిసిలు మాత్రం సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, విద్య, ఉద్యోగ, ఉపాధిరంగాల్లో వెనుకబాటుకు గురయ్యారని, భవిష్యత్తులో జనాభా దామాషా ప్రకారం అందరికీ సమన్యాయం దక్కాలంటే కులగణన అత్యవసరమని రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంచలనాత్మక వ్యాఖ్యలు చేశారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని ఫరూఖ్‌నగర్‌లో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. స్థానిక మున్సిపల్ చైర్మన్ నరేందర్, మున్సిపల్ కమిషనర్ చీమ వెంకన్న, ప్రత్యేకాధికారి రామారావు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, షాద్‌నగర్ అసెంబ్లీ జనరల్ స్థానంలో అట్టడుగు వర్గానికి చెందిన ఒక బిసి బిడ్డగా రాజకీయాల్లో తిరగబడి పోరాటం చేశానని, ఎంతో కష్టపడితే తప్ప ఎమ్మెల్యేపదవి దక్కలేదన్నారు. సమాజంలో తనలాంటి వారు ఎంతో మంది మొదట అవకాశాలు రాక తెరవెనుక ఉండి పోతున్నారని, జనాభా దామాషా ప్రకారం వెనకబడిన వర్గాలకు కూడా సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధిరంగాల్లో ప్రాధాన్యత లభిస్తే ఏనాడో అభివృద్ధి సాధించేవాళ్లమని అన్నారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో ఎంతో సాహసోపేత మైన నిర్ణయాన్ని తీసుకొని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పెద్దఎత్తున కులగణన సర్వే చేయడం ధైర్యంతో కూడుకున్నదని అన్నారు. ఒక రెడ్డి బిడ్డగా ఆత్మ స్థైర్యంతో ఎవరూ చేయలేని పని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కార్ చేస్తుందని, కులగణన కాంగ్రెస్‌కు తప్ప మరే పార్టీకి సాధ్యం కానిదని అన్నారు. తక్కువ జనాభా ఉన్న వర్గాలు 80 శాతం ఉన్న ప్రజలను పాలించడం నిజంగా దౌర్భాగ్యమని, ఇప్పటికి కూడా గ్రామాల్లో కుల వివక్షత ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫరూఖ్‌నగర్‌లో ఎమ్మెల్యే శంకర్ స్థానిక అధికారులతో కలిసి స్వయంగా ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇండ్ల వద్ద ప్రజలకు కులగణన గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, కమిషనర్ వెంకన్న, ప్రత్యేకాధికారి రామారావు, కౌన్సిలర్లు శ్రావణి, శారద, కృష్ణవేణి, సర్వర్‌పాష, రాయికల్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బాబర్‌ఖాన్, చెంది తిరుపతి రెడ్డి, రఘు, కృష్ణారెడ్డి, కొంకళ్ల చెన్నయ్య, గంద్రాతి బాల్‌రాజ్ గౌడ్, జమృద్‌ఖాన్, ఇబ్రహీం, చంద్రశేఖర్, అగ్గనూరు బస్వం, ముబారక్ ఖాన్, దిలీప్, మురళీమోహన్, బిఆర్‌ఎస్ నాయకులు పల్లి శేఖర్, చిన్న, చెర్క శివ, తదితరులు పాల్గొన్నారు.



షాద్‌నగర్‌లో కులగణన సర్వేలో ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే

## మండలంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



ధాన్యం కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిడిఓ మహేష్ బాబు

**దోమ, నవంబర్ 6, ప్రభాతవార్త:** దోమ మండల పరిధిలోని రాకొండ, దాదాపూర్, దిర్సంపల్లి, ఐనాపూర్, బ్రాహ్మన్‌పల్లి, కిష్టాపూర్ పాలెపల్లి, కొండాయపల్లి గ్రామాల్లో బుధవారం డిసిఎంఎస్ ఇందిరక్రాంతి పథం వారి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మహేష్ బాబు మాట్లాడుతూ నంబర్‌వన్ వరి ధాన్యానికి 2320 రూపాయలు, రెండో రకానికి 2300, సన్న వడ్లకు క్వింటాలుకు అదనంగా 500 రూపాయలు రైతులకు చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులందరు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకరావలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మేనేజర్ శ్యామ్ రెడ్డి, పరిగి మేనేజర్ వెంకటయ్య ముదిరాజ్, మండల వ్యవసాయాధికారి ప్రభాకర్ రావు, ఎపిఎం సురేష్, పంచాయతి కార్యదర్శులు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి, మాజి సర్పంచ్ వెంకటయ్య, వెంకట్రాంరెడ్డి, సి.శ్రీనివాస్, కొత్త చంద్రయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, వడ్ల సురేందర్, ఇమ్రాన్, బండి వెంకటయ్య, మాజి సర్పంచ్ క్రిష్ణ, శేఖర్, రేషన్ డీలర్ వెంకటయ్య, మహమ్మద్ ఖాన్, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోట్‌పల్లి అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలి



ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కోట్‌పల్లి, నవంబరు 6, ప్రభాతవార్త:** కోట్‌పల్లి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని బిసి, ఎస్సి, ఎస్టి మైనార్టీల సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బుధవారం కోట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. కోట్‌పల్లి మండల కేంద్రం చుట్టు పక్కల అన్ని గ్రామాలకు కేంద్ర బిందువుగా ఉన్నందున అన్ని వ్యాపారాలకు అనుగుణంగా ఉన్న కేంద్రం మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేయాలన్నారు. మండల కేంద్రంలోని ఎస్సి, ఎస్టి, మైనార్టీ బిసి సంఘాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని అయనను కోరారు. ఇందుకు అయన సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, కోట్‌పల్లి మాజీ సర్పంచ్ నక్కల విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ శివానందం, మాజీ ఉప సర్పంచ్ రియాజ్, కోట్‌పల్లి మాజీ మత్స్యశాఖ అధ్యక్షులు నక్కల బందయ్య, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా రేషన్ బియ్యం అమ్మితే కఠిన చర్యలు

**షాబాద్, నవంబర్ 6, ప్రభాతవార్త:** అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని బుధవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చేవెళ్ల ఇన్‌స్పెక్టర్ కాంతారెడ్డి తెలిపిన వివరాల మేరకు, సర్దార్‌నగర్ గ్రామానికి చెందిన మహేష్, లింగం వద్ద రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థులు విద్యను శాస్త్రీయంగా నేర్చుకోవాలి



పాఠశాలలో ఏర్పాటయిన సమావేశంలో మాట్లాడుతున్న విద్యావేత్త దివాకర్‌రెడ్డి

**కోట్‌పల్లి, నవంబరు 6, ప్రభాతవార్త:** విద్యార్థులు విద్యను శాస్త్రబద్ధంగా నేర్చుకోవాలని విద్యావేత్త దివాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం కోట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన పిఎంశ్రీలో భాగంగా 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు మోటివేషనల్ క్లాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు ఎలా ఉత్తీర్ణత సాధించాలి, ఏ విధంగా చదవాలి అనే విషయాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు సెల్‌ఫోన్ వాడకూడదన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించిన వెంటనే చదివితే మంచిదన్నారు. కష్టంతో కాకుండా ఇష్టంతోనే చదవుకోవాలని అన్నారు. అనంతరం విద్యాధికారి చంద్రప్ప మాట్లాడుతూ, ప్రభుత్వపరంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, టెక్ట్స్‌బుక్స్ అందజేయడం జరిగిందని వారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు బుచ్చిరెడ్డి, ఉపాధ్యాయులు మోహన్, వెంకట్ నర్సింహరెడ్డి, రాంరెడ్డి, యాదవరెడ్డి, తిరుమలయ్య, అంజయ్య, శ్రీనివాసులు, శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వే పరిశీలించిన ఎంపిడిఓ



సమగ్ర ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న ఎంపిడిఓ వెంకన్‌గౌడ్

**బొంరాస్‌పేట్, నవంబర్ 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా బొంరాస్‌పేట్ మండల పరిధిలోని పలుగ్రామాలలో ఇంటింటికి స్టికర్లు వేసే కార్యక్రమాన్ని ఎంపిడిఓ వెంకన్ గౌడ్ పరిశీలించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఈ సర్వేను చేపడుతుందని చాలా జాగ్రత్తగా సరైన వివరాలను నమోదుచేయాలని ఎన్యుమరేటర్లను అయన సూచించారు. ఈ నెల 6వ తేది నుండి 31వ తేది వరకు మూడు వారాల పాటు ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఒక్కో ఎన్యుమరేటర్ 6 నుండి 8 కుటుంబాలను ప్రతిరోజు సర్వే చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంజిల్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జయకృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్‌రాములు గౌడ్, ఉపాధ్యాయులు గౌరారం గోపాల్, కార్యదర్శి రమేష్, మాజీ సర్పంచ్ శంకర్, శ్రీనివాస్, సుజాత, గౌషియబేగం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.